# ప్రతి పేదవాడికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి
- ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు



బీఆర్ఎస్‌లో చేరిన జుర్ఖుల్‌రావుపేట కార్యకర్తలు, నాయకులకు కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కందాళ

కూసుమంచి, సెప్టెంబర్ 30 : తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి మండల పరిధిలోని జుర్ఖుల్‌రావుపేట గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వారికి ఎమ్మెల్యే కందాళ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలకు ఆకర్షితులై ఇతర పార్టీల నుంచి అధికసంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలందరూ పార్టీ గెలుపు కోసం కృషిచేయాలని పిలుపునిచ్చారు.

## కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతున్నదన్నారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు వేముల వీరయ్య, తహసీల్దార్ సంపత్‌కుమార్, కార్యదర్శి ఆసీఫ్, నాయకులు పడిశాల గోపి, సీతారాములు, నాగయ్య పాల్గొన్నారు.

## 'పాలేరులో ఎగిరేది గులాబీజెండానే..'

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 30 : ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఖమ్మంరూరల్ మండల పరిధిలోని దారేడు గ్రామానికి చెందిన సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బైపాస్ రోడ్డులోని సాయి గణేశ్ నగర్‌లో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వారికి బీఆర్ఎస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుల, మత, ప్రాంతీయ బేధాలతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరి సంక్షేమం కోరి సీఎం కేసీఆర్ అనేక పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త వచ్చే ఎన్నికల్లో పార్టీకి అపూర్వ మెజార్టీ తీసుకొచ్చే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణుగోపాల్, జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, మేదరమట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన నేలకొండపల్లి సర్పంచ్ రాయపుడి నవీన్

## బీఆర్ఎస్‌లో చేరిన నేలకొండపల్లి సర్పంచ్

కూసుమంచి, సెప్టెంబర్ 30 : నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ రాయపుడి నవీన్ శనివారం రాత్రి పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లాలో మేజర్ గ్రామ పంచాయతీల్లో నేలకొండపల్లి ఒకటి ప్రస్తుతం సర్పంచ్‌గా ఉన్న రాయపుడి నవీన్ కాంగ్రెస్ పార్టీ నుంచి గెలుపొంది ఆ పార్టీలో కొనసాగుతున్నారు. ఆయన్ని గులాబీ కండువా కప్పి ఎమ్మెల్యే కందాళ పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు మంగాపురంతండా సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ నాగేశ్వరరావు బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కందాళ మాట్లాడుతూ నేలకొండపల్లిని అన్ని రకాలుగా ముందుకు తీసుకొని పోవడానికి నవీన్‌కు పూర్తి సహకారాన్ని అందిస్తామన్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, రాజేశ్వరపురం సర్పంచ్ దండా పుల్లయ్య, అమ్మగూడెం సర్పంచ్ సతీశ్, డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచార రథం ప్రారంభం



ప్రచార రథంలో పర్యటిస్తున్న ప్రభుత్వ విప్ రేగా



మణుగూరు టౌన్, సెప్టెంబర్ 30 : మణుగూరు క్యాంపు కార్యాలయం వద్ద ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ఎన్నికల ప్రచారరథాన్ని శనివారం ప్రారంభించారు. సార్వత్రిక ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో గులాబీరంగులో వాహనాన్ని తీర్చిదిద్ది సీఎం కేసీఆర్, మంత్రులు హరీశ్‌రావు, కేటీఆర్, రేగా కాంతారావు చిత్రాలను రూపొందించారు. రథానికి పూజలు చేసి ప్రారంభించిన రేగా కాంతారావు ప్రజాప్రతినిధులు, నాయకులను ప్రచారరథంపై ఎక్కించుకుని స్వయంగా పట్టణంలో నడిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పోశం నర్సింహారావు, సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, బీఆర్ఎస్ మండల, పట్టణ అధ్యక్షుడు ముత్యం బాబు, అడపా అప్పారావు, కోఆప్షన్ సభ్యుడు జావేద్‌పాషా, నాయకులు వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, నూకారపు రమేశ్, ముద్దంగుల కృష్ణ, కార్యదర్శులు బొలిశెట్టి నవీన్, రామిడి రామిరెడ్డి, బీఆర్ఎస్‌వీకే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ఎన్ రాజు, యూత్ నాయకులు హర్షనాయుడు, వేముల లక్ష్మయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో కాంగ్రెస్ నాయకుల చేరిక



కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రేగా కాంతారావు, ఎంపీ మాలోత్ కవిత

భద్రాచలం, సెప్టెంబర్ 30 : పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా గ్రంథాలయం చైర్మన్ దిండిగల రాజేందర్ సమక్షంలో శనివారం పలువురు కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు భద్రాచలం వస్తున్న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా పార్టీలో చేరేందుకు కాంగ్రెస్ నాయకులు వేచి ఉన్నారు. అయితే భారీ వర్షం కారణంగా మంత్రి కేటీఆర్ భద్రాచలం పర్యటన రద్దుకావడంతో ఎమ్మెల్యే రేగా వారికి భద్రాచలంలో పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో ఉడతా రమేశ్, దుద్దుకూరి సాయిబాబాతోపాటు పలువురు ఉన్నారు.

## వర్షం కారణంగా భద్రాచలంలో మంత్రి కేటీఆర్ పర్యటన రద్దు

భద్రాచలం, సెప్టెంబర్ 30: భారీ వర్షం కారణంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలో శనివారం రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పర్యటన రద్దయ్యింది. మంత్రి కేటీఆర్‌తోపాటు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీలు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయాల్సి ఉంది. హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ఖమ్మం చేరుకున్న మంత్రి కేటీఆర్.. అక్కడ పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం హెలికాప్టర్‌లో భద్రాచలం రావాల్సి ఉండగా.. ఇక్కడి ఒక్కసారిగా భారీ వర్షం మొదలైంది. దీంతో మంత్రి కేటీఆర్ తనను పర్యటనను రద్దు చేసుకొని తర్వాత షెడ్యూల్ ప్రకారం సత్తుపల్లిలో జరిగే అధికారిక కార్యక్రమాలకు వెళ్లారు. కాగా, మంత్రి కేటీఆర్ రాక కోసం భద్రాచలం పట్టణ ప్రజలే కాకుండా దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాల ప్రజలతోపాటు ప్రజాప్రతినిధులు, నాయకులు, ముఖ్య కార్యకర్తలు వేచి చూశారు. పర్యటన రద్దు అయిందని తెలుసుకున్న తరువాత వారి వారి గమ్యస్థానాలకు వెళ్లిపోయారు.

# 'దళితబంధు'వుల ఆనందం

నాడు దళితులకు వాగ్దానం చేసిన సీఎం కేసీఆర్

దానిపై నేడు మంత్రి కేటీఆర్ ప్రకటనతో ఆనందం



మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న జడ్పీ చైర్మన్

బోనకల్లు, సెప్టెంబర్ 30 : నాడు సీఎం కేసీఆర్ దళితులకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి తనయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ నేడు నెరవేర్చారు. బోనకల్లు మండలం మొత్తానికి దళితబంధు పథకాన్ని ప్రకటిస్తామని సత్తుపల్లిలో శనివారం జరిగిన సభలో మంత్రి కేటీఆర్ ప్రకటించడంతో దళిత కుటుంబాలు ఆనందంలో మునిగి తేలుతున్నాయి. ఈ ఏడాది మార్చి 23న సీఎం కేసీఆర్ మొక్కజొన్న పంట నష్టం జరిగిన ప్రాంతాన్ని పరిశీలించేందుకు బోనకల్లు మండలం గార్లపాడు, రావినూతల గ్రామాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు ఎస్సీ మహిళలు తమ కుటుంబాలను ఆదుకొని చింతకాని మండలంలో దళితబంధు పథకం వర్తింపజేస్తున్నట్లు తమకు కూడా ఇవ్వాలని వేడుకున్నారు. దీంతో ఆనాడు సీఎం కేసీఆర్ అన్న మాటలను గుర్తు పెట్టుకొని జడ్పీ చైర్మన్, మధిర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై క్షుణ్ణంగా ఆలోచించి ఆరోజు మహిళలకు ఇచ్చిన మాటను కమల్‌రాజు విజ్ఞప్తి మేరకు దళితబంధు పథకానికి బోనకల్లు మండలాన్ని ఎంపిక చేస్తున్నట్లు ఇటీవల స్వయంగా కేసీఆర్‌యే జడ్పీ చైర్మన్‌కు తెలియజేశారు. కానీ.. జిల్లా పర్యటనలో భాగంగా మంత్రి కేటీఆర్ సత్తుపల్లిలో జరిగిన బహిరంగ సభలో మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలాన్ని రెండో పైలెట్ ప్రాజెక్టుగా రెండో మండలంగా ఎంపిక చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో మండలంలోని 22 గ్రామాల దళిత కుటుంబాల్లో ఆనందం వెల్లువిరిసింది. ఇప్పటికే ఈ పథకంపై కార్యాచరణ వేగవంతం చేసేందుకు అధికారులు ఆదేశాలు జారీ చేశారు. దీంతో మండలంలోని దళిత కుటుంబాలు సంబురాలు చేసుకుంటున్నాయి. దళితులంతా మంత్రి కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## దళితవాడలను ధనికవాడలు చేస్తున్నారు

### జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు

రాష్ట్రంలో దళితులకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారు. గతంలో మధిర నియోజకవర్గం చింతకాని మండలాన్ని దళితబంధు పైలెట్ ప్రాజెక్టుగా సీఎం కేసీఆర్ ప్రకటించి 3,462 మంది కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున యూనిట్లు మంజూరు చేశారు. అలాగే నియోజకవర్గంలోని బోనకల్లు మండలాన్ని కూడా పైలెట్ ప్రాజెక్టుగా తీసుకుంటామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు మంత్రి కేటీఆర్ స్వయంగా సత్తుపల్లి బహిరంగ సభలో ప్రకటించి సంతోషాన్ని కలిగించారు. ప్రతి దళిత వాడను ధనిక వాడ చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని మిగిలిన మండలాల్లో అర్హులందరికీ 1100 యూనిట్లు మళ్లీ మంజూరు చేస్తున్నారన్నారు.

## పెనుబల్లిలో సంబురాలు



జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ మండల నాయకులు, దళిత నాయకులు

పెనుబల్లి, సెప్టెంబర్ 30 : దళితుల కుటుంబాల్లో వెలుగులు నింపేది కేసీఆర్‌యే, దళిత బాంధవుడు సీఎం కేసీఆర్ అని మండల పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు అన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా దళితబంధు ప్రతి గ్రామంలో అందరికీ అందిస్తామని బీఆర్ఎస్ వర్కింగ్‌పార్టీ అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించడంతో శనివారం రాత్రి వీఎం బంజర రింగ్‌సెంటర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు కనగాల వెంకట్రావు, ఎంపీపీ లక్కినేని అలైఖ్య, ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్‌లతోపాటు, దళిత ప్రజాప్రతినిధులు సంబురాలు ఘనంగా నిర్వహించారు. పారాషిట్లు, బాంబులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేసుకొని సంబురాలు అంబరాన్నంటాయి. ఒక్కసారిగా దళితుల కళ్లల్లో ఆనందం వెల్లువిరిసి జై కేసీఆర్.. జైజై కేసీఆర్, జై కేటీఆర్.. జైజై కేటీఆర్.., జై సండ్ర.. జైజై సండ్ర అని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కనగాల వెంకట్రావు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలుస్తారని అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామంలో దళితబంధు అందిస్తామని కేటీఆర్ ప్రకటించడం చాలా సంతోషకరమని, ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే సండ్రకు దళితుల కుటుంబాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. పెనుబల్లి సర్పంచ్ తేజావత్ తావునాయక్, సీనియర్ నాయకులు కోటగిరి సుధాకర్‌బాబు, లక్కినేని వినీల్, సర్పంచ్ మామిడి మైసయ్య, ఎంఆర్‌పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కొలికపోగు వెంకటేశ్వరరావు, ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు, కోట ప్రసాద్, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, పరకాల చంటి, జుజ్జురపు పుల్లయ్య, తుల్లూరి నాగేశ్వరరావు, మద్దెల పుల్లయ్య, పాన్నెం నాగేశ్వరరావు, వంగా గిరిజ, మల్లెల శ్రీను, వంగా చిన్నపండు, మరకాల వెంకి, గంధం దుర్గయ్య, కోట శ్రీను పాల్గొన్నారు.